## అభినందనలు



బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్యను ప్రకటించడంపై మేరు యువజన సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మేరు యువజన సంఘం ప్రతినిధులు ఆదిమూలం శంకర్, వెన్ను శివకుమార్, సున్నాకూల్ ప్రశాంత్ కుమార్, పొల్కం వినయ్‌రాజ్ ఆధ్వర్యంలో పొల్కం శ్రీనివాస్ గురుస్వామి ఆయనను కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు.

- అబిడ్స్

## బొడ్రాయి పూజకు ఆహ్వానం



అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట మెయిన్‌రోడ్డుపై ఇటీవల పునఃప్రతిష్ఠించిన బొడ్రాయి(నాభిశిల) పూజలకు రావాలని కోరుతూ హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సేవా సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. గురువారం ఆయన ఇంటికి వెళ్లిన ప్రతినిధులు రంగంపల్లి రాజు, కెంచె చంద్రశేఖర్ శుక్రవారం పూజలకు రావాలని కోరారు.

- అంబర్‌పేట

## మోహన్‌బాబు మీడియా ముఖంగా క్షమాపణ చెప్పాలి



అబిడ్స్, డిసెంబర్ 12 : మీడియాపై దాడికి పాల్పడిన సినీనటుడు మోహన్ బాబు మీడియా ముఖంగా క్షమాపణ చెప్పాలని గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజా సింగ్ సూచించారు. విడుదల చేసిన వీడియో ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబ గొడవల నేపథ్యంలో వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడానికి మీడియా ప్రయత్నించిందని, ఇదే క్రమంలో ఆయన కుమారుడు పిలవడంతో మీడియా అక్కడ హాజరు కావడం, మోహన్‌బాబు రిపోర్టపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. చికిత్స పొందుతున్న రిపోర్టర్‌ను కలవాలని సలహా ఇచ్చారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా



నింబోలిఅడ్డాలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బస్తీవాసులు

కాచిగూడ, డిసెంబర్ 12 : ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డా, తదితర బస్తీల్లోగురువారం ఎమ్మెల్యే కాలేరు, కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్ పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్‌బ్రేకర్లు, సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాననని హామీ ఇచ్చారు. ఏ డివిజన్‌లోనైన డ్రైనేజీ, నీటి సమస్య వచ్చిన అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. డివిజన్లను అభివృద్ధిచేస్తూ, మౌలిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఓం ప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సుభాష్ పటేల్, బబ్లూసింగ్, మహేశ్‌కుమార్, శ్రీకాంత్ యాదవ్, అంటో, పట్లూరి సతీశ్, బి.కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

## ఎల్వోసీ అందజేత



అంబర్‌పేట డివిజన్ ప్రేంనగర్‌కు చెందిన వంశీ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం నిమ్స్‌లో చేరారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయగా సీఎం ఆఫీస్ నుంచి రూ.2 లక్షలు ఎల్వోసీ ఇచ్చారు. దాన్ని ఎమ్మెల్యే గురువారం వంశీ కుటుంబ సభ్యులకు అందజేశారు.

- అంబర్‌పేట / గోల్నాక

## హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుతో నిరుద్యోగ సమస్యకు చెక్



ఐహెచ్‌ఎం విద్యార్థులు తయారు చేసిన బేకరీ ఐటెమ్స్, విద్యార్థులతో ప్రిన్సిపాల్ సంజయ్ కే ఠాకూర్

అంబర్‌పేట, డిసెంబర్ 12 : హాస్పిటాలిటీ, హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుతో నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ సంజయ్ కే ఠాకూర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐహెచ్‌ఎం హైదరాబాద్ డీడీ కాలనీ క్యాంపస్‌లో క్రిస్మస్ లాగా లంచ్ గురువారం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, నటుడు అక్షయ్‌కుమార్ హోటల్ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుకేట్ అని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఏకైక హాస్పిటాలిటి, హోటల్ అడ్మినిస్ట్రేషన్ బోధన ఇన్‌స్టిట్యూట్ ఇదన్నారు. ఐహెచ్‌ఎంహెచ్ హెడ్ రచనా అగాశే మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లకు 100 శాతం ప్లేస్‌మెంట్లు, ప్రతి ఏడాది 40 పైగా కంపెనీలు మా దగ్గరకు వస్తున్నాయని చెప్పారు. రోస్ట్ టర్కీ, స్టోలెన్ వంటి క్రిస్మస్ ప్రత్యేక వంటకాలు, హుమస్ మెజ్జే, కోక్ ఆ వెన్ వంటి అంతర్జాతీయ వంటకాలు తయారు చేశారు.

### బీఎస్సీ హాస్పిటాలిటీ, హోటల్ అడ్మినిస్ట్రేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ బీఎస్సీ హాస్పిటాలిటీ, హోటల్ అడ్మినిస్ట్రేషన్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. మూడేండ్ల కోర్సుకు ప్రవేశాలు 27 ఏప్రిల్ 2025న జరుగనున్నాయి. ఎన్‌సీహెచ్‌ఎం జేఈఈ ద్వారా నిర్వహించబడతాయి. వివరాలకు 9959154371, 9963980259 లో సంప్రదించాలన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి. మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శిగా రాణి నియామకం



కాకర్ల డి.రాణికి నియామకపత్రాన్ని అందజేస్తున్న కృష్ణమూర్తి

రవీంద్రభారతి, డిసెంబర్ 12 : ఐ.ఎన్.టి.యు.సి. మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కాకర్ల డి. రాణి నియమిస్తూ గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి కాకర్ల డి.రాణికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, కార్మిక కనీస వేతనాలు పెంచడం, వారికి సామాజిక భద్రత కల్పించడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, గూడ ఐలయ్యగౌడ్, జ్యోతి, రాధక్క పాల్గొన్నారు.

## 14న దత్తజయంతి

అంబర్‌పేట : నల్లకుంట బాయమ్మ గల్లీలో ప్రతిఏడాది లాగా ఈసారి ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ శనివారం దత్త జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సాయిమోహన్ తెలిపారు. ఉదయం 10 గంటలకు జయంతి కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరవుతున్నారని తెలిపారు.

## సమస్యలను పరిష్కరిస్తాం



బన్సీలాల్‌పేట్ : ముస్లిం శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహమ్మదీయ మసీదు కమిటీ ప్రతినిధులు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు సమస్యలు వివరించారు. పలు బస్తీల్లో కూడా నూతన సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే తలసాని .. తాను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి శనివారం పర్యటించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.



## సన్మానం..

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 12 : తెలంగాణ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ ఘంట చక్రపాణిని ఆయన చాంబర్‌లో గురువారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ (బాలన్న) మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకేతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజి రమేశ్, ఎల్‌బీ నగర్ నిజయోజకవర్గ మాలసంఘాల ప్రధాన కార్యదర్శి జంగ్లీ కిషన్ పాల్గొన్నారు.

## ఒకటవ, 3వ శనివారం కవివారం



రవీంద్రభారతి, డిసెంబర్ 12 : రచయితలు, కవులు, సాహిత్యవేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి నెలలో ఒకటవ, 3వ శనివారం కవి సమ్మేళనం, పుస్తక సమీక్షలు, సాహిత్యప్రసంగాలు, పుస్తకావిష్కరణ ఉంటాయని సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి తెలిపారు. పుస్తకావిష్కరణ చేసుకోవాల్సిన వాళ్లు వారం ముందుగా కార్యలయంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు. కవిసమ్మేళనం, ఇతర సాహిత్య కార్యక్రమాల్లో సాహితీవేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి శనివారం అని పేరు పెట్టినట్లు ఒక ప్రకటనలో కార్యదర్శి బాలాచారి తెలిపారు.

# అభివృద్ధి పనులు చేస్తున్నాం



ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. గురువారం వివిధ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. ముఖ్యంగా కరెంట్, నీటి సరఫరా సమస్యలపై ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

- మెహిదీపట్నం



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. గురువారం లంగర్‌హౌస్ డివిజన్ ఎంఐఎం సీనియర్ నాయకుడు మాతంగి రమేశ్ ఎమ్మెల్యేను కలిసి అంబేద్కర్‌నగర్‌లో సమస్యలపై ఫిర్యాదు చేశారు. సమస్యల పరిష్కారానికి ఎంఐఎం నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

- మెహిదీపట్నం

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ పద్మవెంకటరెడ్డి

అంబర్‌పేట, డిసెంబర్ 12 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి అధికారులకు చెప్పారు. శారదానగర్ కమ్యూనిటీహాల్‌లో అన్ని విభాగాల అధికారులతో కార్పొరేటర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ ప్రశాంతి, ఏఈ మనిషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, ఏఎంఓహెచ్ డా.హేమలత, డీజీఎం విష్ణువర్ధన్‌రావు, మేనేజర్ మాజిద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు పరిశీలన

అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తోన్న సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.

- గోల్నాక

## ఎంఎంఎస్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎంఎంఎస్) కోర్సు పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎంఎస్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 3 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## యూజీసీ నెట్ పేపర్ -1 పరీక్షకు ఉచిత శిక్షణ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ రంజని

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో యూజీసీ నెట్ పేపర్– 1 పరీక్షకు ఉచి త శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సీఎఫ్‌ఆర్‌డీ భవనంలోని ఈ క్లాస్‌రూంలో నిర్వహించిన శిక్షణ ప్రారంభోత్సవంలో హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి, ఓయూ సివిల్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ .. నెట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల వి ద్యాప్రమాణాలను మెరుగుపరచడం తోపాటు వారి లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. శిక్షణకు విద్యార్థులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

# ముదిరాజ్‌లు ఐక్యంగా ఉన్నప్పడే సమస్యలు పరిష్కారం



నియామక పత్రాలను అందజేస్తున్న యాదగిరి ముదిరాజ్

అంబర్‌పేట : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదన్నారు. సంఘం కార్యాలయంలో ఆయన సంఘం ప్రతినిధులు పలువురిని నియమించారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా ధ్యాగా రమా, ఉపాధ్యక్షురాలిగా వద్దపల్లి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా బిచాల తులసి, కార్యదర్శిగా బాషం దివ్యా, గౌరవ అధ్యక్షుడిగా నవీన్, ఉపాధ్యక్షులుగా చింతల సత్యనారాయణ, కె.అనంతయ్య, ప్రధాన కార్యదర్శిగా డప్పు అంజయ్య, మహబూబ్‌నగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా శివప్రసాద్, నగర ప్రచార కార్యదర్శిగా గౌతం, అంబర్‌పేట ప్రధాన కార్యదర్శిగా జూపల్లి శ్రావణ్‌కుమార్ లను నియమించారు. వారికి నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు పుట్టి యాదగిరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సలహాదారుడు అంబర్‌పేట శంకర్ పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రి అన్నారు. గురువారం బండ్లగూడకు చెందిన నిషాద్‌కు సీఎం రిలీఫ్ ఫండ్‌లో మంజూరైన రూ. 2 లక్షలకు సంబంధించిన ఎల్వోసీ ఎమ్మెల్సీ లబ్ధిదారునకు అందజేశారు. అర్హులందరికీ పథకాలు వచ్చేలా నాయకులు, అధికారులు కృషిచేయాలని సూచించారు. సామాన్యుల కోసమే ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని గుర్తుచేశారు.

- మెహిదీపట్నం

## క్యాబ్‌ను ఢీకొన్న అంబులెన్స్

### - క్యాబ్ డ్రైవర్‌కు గాయాలు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 12 : రోడ్డుపై ప్రమాదానికి గురైన క్యాబ్‌ను ప్రభుత్వ అంబులెన్స్ వేగంగా వచ్చి ఢీ కొనడంతో క్యాబ్ డ్రైవర్ గాయాలపాలైన ఘటన సుల్తాన్‌బజార్ పీఎస్ పరిధిలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మూ కాశ్మీర్, బారాముల్లాకు చెందిన మెహ్రాజ్ ఉద్దీన్ .. చాంద్రాయణగుట్ట రాయల్ సీ హోటల్ గల్లీలో ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 8 న ప్యాసింజర్ల డ్రాప్ చేసే క్రమంలో క్యాబ్ (టీఎస్ 10 యూబీ 3413)కోఠికి చేరుకొని ప్రయాణికులను దింపాడు. కాచిగూడలో ప్యాసింజర్‌ను పికప్ చేసుకునేందుకు ఆర్డర్ రావడంతో కోఠి నుంచి పుత్లీబౌలి మీదుగా చాదర్‌ఘాట్ దర్గా ఎదురుగా విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో కారు ముందు, వెనక భాగాలు దెబ్బతిన్నాయి. కారు స్టీరింగ్ తగిలి క్యాబ్ డ్రైవర్‌కు తలకు గాయమైంది. అదే సమయంలో ప్రభుత్వ అంబులెన్స్ (టీఎస్ 29 టీబీ 4818) అదే దిశగా వేగంగా దూసుకువచ్చి క్యాబ్ కుడి వైపు డోర్ భాగాన్ని బలంగా ఢీ కొట్టింది. అంబులెన్స్ ముందు వైపు మడ్‌గార్డ్‌తో పాటు ఎడమవైపు లైట్ భాగం దెబ్బతిన్నాయి. క్యాబ్ డ్రైవర్ గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా దవా ఖానకు తరలించారు. అంబులెన్స్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని క్యాబ్ డ్రైవర్ సుల్తాన్‌బజార్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

# గోపాల్‌రావు చేసిన సేవలను కొనసాగిస్తాం



సమావేశంలో పాల్గొన్న హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు సభ్యులు

కాచిగూడ : అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రబంధక సమితి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు సభ్యులు తెలిపారు. గురువారం అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్‌బోర్డు సభ్యులుగా 18 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు మాట్లాడుతూ.. మాజీ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్, శ్మశానవాటిక ప్రబంధక సమితి అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు సేవలను కొనియాడారు. ఆయన శ్మశానవాటికకు చేసిన సేవలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో విశాల్, రాజేందర్‌పటేల్‌గౌడ్, రాజ్‌కుమార్‌విగ్, సాయిగిరిధర్, వీరాస్వామి, విజయ్‌కుమార్, సత్యనారాయణ, అనిల్‌కుమార్, నందకిశోర్‌యాదవ్, బి.కృష్ణాగౌడ్, నర్సింగ్‌రావు, మహేందర్,కొండ శ్రీనివాస్‌రావు, నరోత్తమరెడ్డి పాల్గొన్నారు.

## ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రా థోడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ ని యామక పత్రం అందజేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఆయన ఇంతకు ముందు పాలమూరు యూనివర్సిటీ వైస్ చా న్సలర్‌గా సేవలందించారు. ఆయన గతంలో ఓయూ ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఐయూటీ సెక్రెటరీ, నిజాం కళాశాల ప్రిన్సిపాల్, తదితర బాధ్యతలు నిర్వర్తించారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా)లో క్రియాశీలకంగా పనిచేయడంతోపాటు కార్యవర్గంలో వివిధ పదవులకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థి నాయకులు అభినందించారు.



సంఘసేవకుడు సునీల్‌బిడ్లాన్, అయ్యప్పస్వామి దినేశ్‌సింగ్ ఆధ్వర్యంలో కుద్బిగూడలో జగదీశ్ గురుస్వామి చేత శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగర బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌గౌడ్, నాయకులు పెంటయ్య, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, బబ్లూసింగ్, అంటో, ఎల్.రమేశ్ హాజ రయ్యారు.

- కాచిగూడ



లంగర్‌హౌస్ డివిజన్‌లోని బాపూనగర్‌లో గురువారం అయ్యప్పస్వామి పడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజను కన్నె స్వామి హన్మంత్‌రెడ్డి ఏర్పాటు చేయగా విజయ తెలంగాణ ఉత్సవాల అధ్యక్షుడు జెన్న సుధాకర్ పాల్గొని పూజలు చేశారు.

- మెహిదీపట్నం